# హర..హర.. మహాదేవ..!



**(మొదటి పేజీ తరువాయి ) :**

నందీవాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లు:-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా బుదవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ మరియు ఆలయ ఉత్సవం నిర్వహించడం జరిగింది.

**లింగోద్భవకాల మహారుద్రాభిషేకం:**

మహాశివరాత్రిని పర్వదినంను పురస్కరించుకోని బుదువారంనాడు రాత్రి గం.10.00 నుండి శ్రీస్వామివారికి లింగోద్భవకాల మహారుద్రభిషేకం,జరిపించబడింది.నిష్ణాతులైన 11 మంది అర్చక స్వాములు మహాన్యాసపూర్వకంగా రుద్ర మంత్రాలను పఠిస్తుండగా దాదాపు 4గంటలకు పైగా జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీస్వామివారికి అభిషేకం జరిపించబడింది.ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలంతోనూ,పంచామృతాలతోనూ,పలు ఫలోదకాలతోనూ అభిషేకం నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలంతోనూ, పంచామృతాలతోనూ,పలు ఫలోదకాలతోనూ ఈ అబిషేకం నిర్వహించడం జరిగింది.

**పెళ్లి కుమారునికి పాగాలంకరణ:** లింగోద్భవకాల మహారుద్రాభిషేకం ప్రారంభమైన వెంటనే పాగాలంకరణ ప్రారంబించబడింది. బ్రహ్మోత్సవాలలో జరిగే ఈ పాగాలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉంది.మన వివాహాలలో పెండ్లికుమారునికి తలపాగా చుట్టడం ఒక సంప్రదాయం.ఈ ఆచారమే శ్రీశైల ఆలయంలో పాగాలంకరణ పేరుతో ఆనవాయితీగా కొనసాగుతుంది.ఈ పాగా స్వామివారి గర్భాలయ విమాన శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసందానం చేస్తు అలంకరించడం జరిగింది.పాగాలను సమరి ్పంచే భక్తులు నియమంతో భక్తిని మేళవించి రోజుకు ఒకమూర చోప్పున సంవత ్సరంలో 365 మూరల పోడవుతో ఈ పాగాను నేస్తారు.ఈ పాగాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడై పాగాను అలంకరిస్తాడు. దిగంబరుడై పాగాను అలంకరించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయంలో ఆలయంలో విధ్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు.చిమ్మచీకటిలో పాగాలంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకొన్న పని.యధావిధిగా రాత్రి గం.10.00ల నుండి ప్రకాశం జిల్లా,చీరాల మండలం,హస్తినాపుర గ్రామానికి చెందిన పృధ్వీ వెంకటేశ్వర్లు తనయుడు ఫృధ్వీ సుబ్బారావు స్వయంగా తెచ్చిన పాగాతో పాటు ఇతర భక్తులు సమర్పించిన పాగాలను కూడా స్వామివారికి అలంకరించారు.

**ఆది దంపతులకు ప్రత్యేక వేదికపై కల్యాణోత్సవం:** రాత్రి గం.12.00లకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా జరిపించబడింది.కనుల పండువగా జరిగిన ఈ కల్యాణోత్సవంలో స్వామివారు పట్టువస్త్రాన్ని ధరించి,తలపై ఒకవైపు గంగయ్మను,మరోవైపు నెలవంకను,మెడలో రుద్రాక్షమాలను,నుదట విభూతి రేఖలను,పట్టు వస్త్రాలను ధరించి పెండ్లికుమారుడుగా ముస్తాబు అయ్యారు.కాగా అమ్మవారు కూడా పట్టువస్త్రాలను ధరించి,నుదుట కల్యాణ తిలకాన్ని,బుగ్గన చుక్కను,సర్వాభరణాలను ధరించి పెండ్లికుమార్తె అయి స్వామికి సరిజోడినినపించుకున్నారు. మంగళతూర్యనాదాలతో,వేదమంత్రాల నడుమ నేత్రానందంగా ఈ కల్యాణోత్సవం జరిగింది.అంతకు ముందుగా ఈ లీలా కల్యాణానికి కంకణాలను స్వామిఅమ్మవారి అభరణాలను యజ్ఞోపవీతాన్ని భాషికాలను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకోని వచ్చారు.ఈ కల్యాణోత్సవంలో లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ముందుగా అర్చకస్వాములు కలా ్యణోత్సవం సంకల్పాన్ని పఠిస్తారు.తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని గణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత వృద్ధి అభ్యుదయాల కోసం పుణ్యాహవచనం చేసారు.తరువాత స్వామివారికి మధువర్కం సమర్పించబడి శ్రీస్వామిఅమ్మవార్లకు వస్త్రాలను సమరి ్పంచబడ్డాయి.తరువాత భాషికధారణ కార్యక్రమం జరిగింది.ఆ తరువాత గౌరిపూజ జరిపించబడింది.స్వామిఅమ్మవార్ల మధ్య తెర సెల్లను ఏర్పరచి మహాసంకల్ప పఠనం చేయడం జరిగింది.అనంతరం సుముహర్త సమయంలో స్వామిఅమ్మవార్లకు జీలకర్ర,బెల్లం సమర్పించారు.ఆ తరువాత మాంగల్యపూజను జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ జరిపించబడింది.తరువాత తలంబ్రాలు,బ్రహ్మముడి కార్యక్రమాలను జరిపి భక్తులకు ఆశీర్వచనాన్ని అందజేయం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు,ఉత్సవాల ప్రత్యేక ఆధికారి ఆజాద్,ప్రజాప్రతినిధులు, అదికారులు,అర్చకస్వాములు,భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలి

**- పీఠాధిపతి శ్రీ శంభులింగస్వామి**

**హాలహర్వి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని పీఠాధిపతి శ్రీ శంభులింగస్వామి అన్నారు. మండలంలోని జె.హొసల్లి గ్రామంలో శ్రీ పట్టదస్వామి పురాణం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తితో ప్రతిఒక్కరికీ మనశ్శాంతి లభిస్తుందని భక్తులకు సూచించారు. విశ్వశాంతి కోసమే పురాణాలు, పూజలు చేయడం జరుగుతుందన్నారు.

**- 2న సామూహిక వివాహాలు :** మండలంలోని జె.హొసల్లి గ్రామంలో శ్రీ పట్టదస్వామి మఠంలో మార్చి 2వ తేదీన సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు పట్టదస్వామి పీఠాధిపతి శ్రీ శంభులింగస్వామి తెలిపారు. సామూహిక వివాహాల్లో పెళ్లిళ్లు చేసుకోవాలనుకున్న నూతన వధూవరులు రూ.26 వేలు ఫీజు చెల్లించాలని తెలిపారు. వధూవరులకు రెండు మంగళ సూత్రాలు, వస్త్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వివాహాలకు వచ్చి బంధువులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బాలుయాదవ్**




**నంద్యాల, పిభ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి**

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచు ్చనని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బాలుయాదవ్ అన్నారు. శివరాత్రి సందర్భంగా బుధవారం యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయప్రాంగణంలోని నాలుగుస్థంభాల మండపం సమీపంలో నూతనంగా నిర్మించిన సదాశివ గురుదక్షణామూర్తి అచల ఆశ్రమ ప్రారంభానికి ఆశ్రమ పీఠాధిపతి గురుమద్దులేటిస్వామి పిలుపుమేరకు ముఖ్య అతిథిగా బాలుయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆశ్రమనిర్మాణంలో మద్దులేటి కృషి ఎంతో ఉందని కొనియాడారు. పరిసరాల్లోని వారు ధ్యానం చేసుకోవడానికి ఈప్రాంతం ఎంతో ఆహ్లాదరకరంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ధ్యానంలో పాల్గొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఈ ధ్యానమందిరం అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని బాలుయాదవ్ ప్రకటించారు.

# బ్రహ్మగుండంలో పోటెత్తిన భక్తజనం

## - ఈ నెల 26 నుంచి మార్చి1 వతేది వరకు మహాశివరాత్రి ఉత్సవాలు



**వెల్దుర్తి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

జిల్లాలోని శైవక్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో మహిమాన్వితుడు బ్రహ్మగుండేశ్వరుడిగా కామేశ్వరిసహిత బ్రహ్మేశ్వరస్వామి భక్తులను అలరించాడు.బ్రహ్మగుండంలో గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,ఆలయ ఇఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేది వరకు శివరాత్రి బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం వేకువజామున నుంచే భక్తులు బ్రహ్మగుండానికి వేలాదిగా తరలివచ్చారు.భక్తులు అశేషసంఖ్యలో హాజరై పవిత్ర కొనేరులో స్నానం ఆచరించి ఆలయం లోని బ్రహ్మేశ్వరస్వామికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.వెల్దుర్తి గ్రామపెద్దలు,నాయకులు,ప్రముఖులు కుటుంబస మేతంగా ఆలయానికి వచ్చి స్వామి,అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు.

**-బ్రహ్మేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.మల్లేశ్వరి...**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మగుండం పుణ్యక్షేత్రానికి కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి.మల్లేశ్వరి కుటుంబసభ్యులతో కలిసి చేరుకున్నారు.ఆలయ లాంఛనాలతో జడ్జికి స్వాగతం పలికారు.బ్రహ్మేశ్వరస్వామి,అమ్మవార్లకు జడ్జి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అధికారులు వేదపండితులతో ఆమెకు శాలువతో సన్మానించి హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు అందించారు.స్వామి అమ్మవార్లకు ఆలయంలో గణపతి పూజ,స్వస్తి పుణ్యాహావాఛనం,పంచ గవ్య ప్రార్ధన,మంటపారాధాన, అంకురారోపణం రాత్రి 12.10 నిమిషాలక వృశ్చికలగ్నంలో లింగోద్భవకాలమున శివపార్వతుల కళ్యాణోత్సవం అశేషభక్తజనుల నడుమ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య,దేవాలయ ప్రాకారం చుట్టూ స్వామివారికి శేషవాహనోత్సవంలో నిర్వహించారు. ఉత ్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల మౌలికవసతులు కల్పించారు. త్రాగునీటిని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆలయం ఎదుట పోలీస్ ఔట్‌పోస్టుతో పాటు,వైద్యశిబిరంను ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

**-భక్తులకు మాజీ డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి కుటుంబీకులు అల్పాహారం ఏర్పాటు. .**

మహాశివరాత్రి సందర్భంగా బుధవారం సాయంకాలం నుంచి రాత్రి వరకు బ్రహ్మగుండానికి వచ్చే భక్తులకు కీ.శే.కెయి.మాదన్నగారి సంస్మరణార్ధము వారి కుమారులు మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి,మాజీమంత్రి,ఎంఎల్‌సి కెయి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబులచే అల్పాహారం ఏర్పాటు చేశారు.

**- మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబీకులు అల్పాహారం ఏర్పాటు...**

చెరుకులపాడు గ్రామం కీ.శే.కె.శివారెడ్డి,కె.చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి, వైకాపా కార్యకర్త బోయసాంబశివుడుల సంస్మరణార్థం వారి కుటుంబసభ్యులు వైకాపా రాష్ట్రకార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్.కె.వెంకట్రామిరెడ్డి,వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి వారి కుటుంబసభ్యులచే భక్తులకు అల్పాహారం ఏర్పాటుచేశారు.

**-పూజస్టార్ టివి నెట్‌వర్క్ నిర్వాహకులు టి.ఇ.బలరాంగౌడ్**

వెల్దుర్తి వారిచే బ్రహోత్సవ కార్యక్రమాలు ప్రసారం చేయబడున న్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ ఇంచార్జ్ ఏఇ ఆధ ్వర్యంలో సిబ్బందితో ప్రత్యేక ట్రాన్ ్సఫారం ఏర్పాటుచేసి,లైన్‌ను లాగించి చర్యలు తీసుకున్నారు.

**-ఉత్సవాలకు గట్టి పోలీస్‌బందోబస్తు...**

ఈనెల 26 నుంచి మార్చి1వ తేదివరకు నిర్వహిస్తున్న బ్రహ్మగుండం బ్రహ్మేశ్వరసా ్వమి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు తీసుకున్నారు.ఆలయంలోని వెళ్లేందుకు ప్రత్యేక క్యూలైన్,కొనేటి వద్ద,పార్కింగ్ వద్ద ఆలయ ముఖద్వారం ముందు పోలీసు సిబ్బంది బందోబస్తుకు చర్యలు తీసుకున్నారు.ఆలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఉదయం 11-05గంటల వరకు వేదపండితులు నిర్వహించారు.రాత్రి 11.35నిమిషాలకు లింగోద్భవకాలమున స్వామి వారి కళ్యాణోత్సవం అశేషభక్తజనుల నడుమ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య,దేవాలయ ప్రాకారం చుట్టూ స్వామివారికి శేషవాహనోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయచైర్మెన్, ఇఓలు మాట్లాడుతూ 9.3.2024న శనివారం పారాయణం,దీక్షాహోమం,10.3.2024న ఆదివారం శుద్ధపాడ్యమి సింహలగ్నం నందు సాయంత్రం గం.6-05నిమిషాలకు శ్రీబ్రహ్మేశ్వరస్వామి వారు గంగాదేవి గౌరీదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులతో రథోత్సవం,11.3.2024న సోమవారం పగలు పాడ్యమిలో వసంతోత్సవం 9 గంటల నుంచి 11 గంటలలోపు ఉంటుందన్నారు.అదేరోజు రాత్రి 7.30 గంటలకు వెల్దుర్తి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం ఉంటుందన్నారు.

**-వైద్యశిబిరం ఏర్పాటు....**

బ్రహ్మగుండంలో మెడికల్‌ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యసిబ్బంది తదితరులు భక్తులకు అవసరమమైన మందులను పంపిణీ చేశారు.

## బొలేరో ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి



**వెల్దుర్తి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన బలిజ శ్రీనాథ్ గ్రామ సమీపంలోని సిలికాన్ సాండ్ క్వారీ వద్దకు తన బైక్‌పై వెళ్తుండగా అటుగా వెళ్తున్న బోలెరో ట్రాలీ వాహనం ఢీ కొంది.దీంతో అతను నడుపుతున్న బైక్ ప్రక్కకు పడి ఎగిరి కిందపడ్డాడు.అతని తలకు తీవ్రరక్తగాయాలు అయ్యాయి.కొన ఊపిరితో ఉన్న అతనికి వైద్యచికిత్సల నిమిత్తం స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.అది వచ్చేలోపే అక్కడికక్కడే శ్రీనాథ్(27)మరణించాడు.కుటుంబ సభ్యుల వివరాల మేరకు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ తన తల్లిని పోషించుకుంటున్నాడు.కొద్ది సంవత్సరాల క్రితం తండ్రి చనిపోవడంతో ఉన్న చెల్లెలికి వివాహం చేసి తల్లితో కలిసి గ్రామంలోనే ఉంటున్నారు.శివరాత్రి పర్వదినం రోజు క్వారీ దగ్గరకు వెళ్లి వస్తానమ్మా అని చెప్పి వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు.ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మండలంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



**హాలహర్వి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం, బాపురం, హాలహర్వి, బిలేహాల్ గ్రామాల్లో బుధవారం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివునికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, నందికోలు, ఖడ్గ ప్రదర్శన, పల్లకిసేవ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి శివాలయాల్లో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించి జాగారం చేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు శివలింగాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## బ్రహ్మేశ్వరస్వామిని దర్శించుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు

**- అల్పాహార శిబిరంను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలోని శ్రీ కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామి,అమ్మవార్లకు శివరాత్రి పర్వదినం సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ఇఓ రామాంజనేయులు,గ్రామపెద్దలు బొమ్మన రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ లాంఛనాలతో ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు పూర్ణకుంభంతో వేదపండితుల మంత్రాల నడుమ స్వాగతం పలికారు.ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు శాలువ,పూలమాలతో సన్మానించారు.అనంతరం కీ.శే.కెయి.మాదన్నగారి సంస్మరణార్ధము వారి కుమారులు మాజీ డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి,కర్నూలు ఎంఎల్‌సి,మాజీమంత్రి కెయి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార శిబిరాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ ,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,గుంటుపల్లి ఈదులవెంకటరాముడు, జయరాముడు, వీరభద్రుడు, రామక్రిష్ణఆచారి,రామచంద్రనాయుడు,అమర్‌నాథ్‌గౌడ్,తిరుమలేష్‌గౌడ్,యం.బజారి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకంటి గిడ్డయ్య,రాంబాబు,రాఘవేంద్రగౌడ్, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు లక్ష్మన్న,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవం ఒకరోజు ముందుగా అహోబిలంకు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీలక్ష్మీనరసింహాదేవస్థానం నుండి బయలుదేరిన శ్రీ లక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవం ఒకరోజు ముందుగా అహోబిలం చేరుకుంటారని శ్రీఅహోబిల దేవస్థానం మేనేజరు మురళీధరన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనవరి 15వ తేదిన అహోబిలం నుండి పార్వేట ఉత్సవం పల్లకీలో ఉత్సవమూర్తులు బయలుదేరారన్నారు. స్వామివారి కళ్యాణానికి స్వయంగా స్వామివారే భక్తులను పిలిచేందుకు ఆళ్లగడ్డ తాలూకలోని మూడు మండలాలలోని గ్రామాలు తిరిగి భక్తులతో పూజలందుకున్నారు. రుద్రవరం నందు గల శ్రీఅహోబిల లక్ష్మీనరసింహాస్వామి పార్వేట రోజులు ఎక్కువగా ఉన్నందున తిరిగి స్వామివారు ఒకరోజు ముందుగా అనగా ఫిబ్రవరి 27న అహోబిలం గ్రామంకు చేరుకుంటారని ఆయన తెలిపారు.

## శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కొలిమి గుండ్ల శివాలయంలో మరియు కనకాద్రిపల్లె శివాలయం, నేలబెలుం, గుండుమల్లేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం 5గంటల నుండి భక్తులు శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకాద్రిపల్లె శివాలయంలో తాడిపత్రి నియోజకవర్గం టీడీపీ నాయకుడు వి.ఆర్.వెంకటేశ్వరరెడ్డి తన సొంత నిధులతో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం శివపార్వతులను గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకాద్రిపల్లె గ్రామ టీడీపీ నాయకుడు వి.ఆర్.లక్ష్మిరెడ్డి, పుచ్చ వెంకట మల్లారెడ్డి, వి.ఆర్.వెంకటేశ్వరరెడ్డి, వి.ఆర్.విఘ్నేశ్వరరెడ్డి, గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలనా? లేక బార్ అండ్ రెస్టారెంటా..!?

## కలెక్టరు అదేశాలను ఇక్కడ ఖాతరు చెయ్యరా..?




**నంద్యాల, ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి** పాఠశాలలు దేవాలాయాలు అంటారు ఇక్కడ విద్యను బోదించే గురువులను దేవుళ్లు అంటారు అలాంటాి దేవాలయం లాంటి పాటశాల్లో మద్యం సీసాలు, వాటర్ ప్యాకెట్లు కనిపిస్తున్న అక్కడ పాఠాలు బోదించే గురువుల ఏమి ఎరుగనట్లు ఉన్నారంటే అక్కడ నిత్యము ఏమి జరుతుందో అనేది ఎవరికి అంతుపట్టటములేదు. మొన్న ఏకంగా మద్యం సేవించి పాఠశాల సమయంలో మంచము వేసుకుని పండుకుంటే నేడు ఏకంగా అవరణంలో మద్యం సీసాలు కనిపించడము దానిని పాఠశాల అంటారా. లేక బార్ అండ్,,,? ఇది ఎక్కడో కాదు జిల్లా కేంద్రమూఐన నూనెపల్లె పురపాలక పాఠశాలో జరుగుతున్న తంతు. జిల్లా కేంద్రము అయితే వ్యవస్థలు చాలా బాగుపడతాయని అశించిన నంద్యాల ప్రజలకు నిరాశ మిగిలిందని చెప ్పవచ్చు నూనెపల్లె పురపాలక పాఠశాల్లో మద్యం బాటిల్స్ ప్రత్యక్షము కావడముతో జనము ముక్కుమీద వేలు వేసుకుంటున్నారు. గత రెండు రోజుల క్రితము ఇదే పాఠశాల్లో డ్యూటీ సమయంలోనే వాచ్‌మెన్ మంచము వేసుకుని గురుక పెట్టి నిద్రించారు. వంట గది వద్ద కూరగాఇయలు కుక్కలు తింటునక్న ఘటన కూడా కనిపించడము విశేషము పాఠశాలలో పరిశుబ్రత అనేది మంచుకైనా కనిపించదు ఇక్కడ ఉన్న ప్రదానోపాద్యాయులు, ఉపాద్యాయులు విద్యాశాఖ అదికారులు దీని గురించి పట్టించుకోరు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ అంద్రా అన్ని శాఖల యందు చేయాలి లేకుంటే పరిస్థితి తారుమారు అవుతువుందని హెచ్చరికలు ఇక్కడ పట్టావా; అసలు ఇక్కడ కలెక్టరు అదేశాలకు నూకలు చెల్లినట్లేనా?పాఠశాల్లో నిర్మిణము చేస్తున్న గదులు అర్ధాంత్రరంగా అగి పోయాయి.దీనిక కారణము ఏమిటి. అలాగే మిరల్ వాటర్ ప్లాంటు ప్రారంబోత్స వమునకు నోచుకోలేదు.మరి విద్యార్థులకు తాగడానిక మంచి నీళ్లు ఎక్కడ నుండి వస్తున్నాయి. సౌకర్యాల కథ పరమ శివుడికి తెలుసు కాని పాఠశాల అవరణములో ఈ మద్యం సీసాల ఏమిటని జనము ప్రశ్నిస్తున్నారు.





దేవాలయాలాన్నింటి పాఠశాలలను ఎందుకు పవిత్ర పరుస్తున్నారు. చూస్తు ఊరక ఎందు కుంటున్నారో కారణాలు చెప్పాలని చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**హోళగుద ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**
రాష్ట్రంలోనే ఎంత ప్రసిద్ధి గాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిందని ఆలయ పూజారులు జయ మల్లప్ప మల్లికార్జున స్వామి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరగట్టుమహాశివరాత్రి సందర్భంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి ఆకు పూజ కుంకుమార్చన మహా మంగళహారతి తదితర విశిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించారు చిన్నారులు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన్నం ఏర్పాటు చేశారు

# ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

**– తిమ్మగురుడుస్వామి, శివుని ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్న భక్తులు**



**తుగ్గలి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** మండలంలోని ఉప్పరపలె గ్రామ పంచాయతీలోని బోడుబండ అటవీ ప్రాంతంలో వెలిసిన తిమ్మగురుడు, పక్కీరప్పస్వాముల ఆలయాల్లో బుధవారం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తిమ్మగురుడుస్వామి, శివుని ఆలయాల్లో సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు సురేంద్రనాథ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, అర్చకుడు కృష్ణయ్య ఆచారి తదితరులు మొదటి పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే పక్కీరప్పస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అప్పావేణు, ఆలయ నిర్వాహకులు అప్పా వెంకటేశ్వర్లు (పోస్టు మాస్టర్), అప్పా జగన్, అప్పా సోదరులు, మదనంతపురం పసుల శ్రీరాములు, పసుల ఈశ్వరమ్మ దంపతులు మొదటి పూజా కార్యక్రమాలను నిర్వహించి శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వీరితోపాటు వేలాది మంది భక్తులు స్వాములవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

# యువకులు ప్రాణాలు కాపాడిన హుళగుంద వాసులు



**హుళగుంద ఫిబ్రవరి26, ప్రభాతవార్త;**
బళ్లారి జిల్లా సిరుగుప్ప తాలూకా కు చెందిన ఇద్దరు యువకులు ఎండ తీవ్రత ఉండటంతో ఎల్‌ఎల్సి కెనాల్ వద్ద స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారడంతో ఇద్దరు యువకులు మునిగిపోతున్న యువకులను చూసి జనాలు కేకలు వేయడంతో హుళగుంద రాజనగర్ కాలనీ కి చెందిన దూదేకుల సిద్ధిక్ మోలాలి సమీర్ యువకులు మునిగిపోవడం చూసిన వెంటనే కాలవలు ఈదుతూ ఇద్దరు యువకులు ప్రాణాలతో తుంగభద్ర ఎల్ ఎల్ సి కాలువ పైకి తీసుకొచ్చారు ఇలాంటి సాహసం చేసిన యువకులను గ్రామస్తులు స్థానికులు చప్పట్లతో అభినందించారు

# ఘనంగా ముగిసిన శ్రీ బీరప్ప దేవర ఉత్సవాలు



**మంత్రాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో వెలసిన శ్రీ బీరప్పస్వామి దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి.మూడు రోజులపాటు గ్రామప్రజలు, భక్తులు ఈ దేవర ఉత్సవాలను ఆలయ పూజారుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా వేకువజామునుండే చెట్నహళ్ళి గ్రామానికి చెందిన అళ్ళింగప్ప,పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన యాతగిరప్ప,ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామానికి చెందిన వన్నికెరప్ప అధ్యక్షతన స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం తమ గ్రామాలకు చెందిన పల్లకీలు,డోలు,మేళతాళాలు,నృత్యాలు,పల్లనగ్రోవిలతో అత్యంత భక్తిశ్రద్ధలతో సాగనంపారు.భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడానికి భారీగా తరలివచ్చారు.దీంతో బీరప్ప దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

**గడివేముల, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని బుధవారం మండల రెడ్ క్రాస్ చైర్ పర్సన్, ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పండగ వేళ ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిఒక్కకరూ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రెడ్ క్రాస్ సేవలు మరువలేనివని కొనియాడారు.




# భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

**క్రిష్ణగిరి,ఫిభ్రవరి26,ప్రభాతవార్త**
స్థానిక పోలీస్‌స్టేషన్ పరిదిలోని క్రిష్ణగిరి గ్రామ సమీపంలోని క్వారీల వద్ద భారీగా కర్ణాట క మద్యంను బుధవారం పట్టుకున్నారు.వారు తెలిపిన వివరాల మేరకు తెల్లావారు జా
మున 4.30 గంటల సమయాన కర్ణాటక మద్యం తరలిస్తున్నారన్నా సమాచారం రావడంతో ఎక్సైజ్ యస్.ఐ చంద్రమెహన్ తన సిబ్బందితో కలిసి క్వారీల వద్ద ప్యాషన్ ప్రో మోటర్‌బైకుతో లోకేశు అనే వ్యక్తి తరలిస్తుండగా పట్టుకున్నారు.40 బాక్సు టు ఒరిజనల్ చాయిస్,3840 టెట్రా ప్యాకెట్‌లను పట్టుకున్నారు.దీని విలువ సుమారు రూ160000 రూపాయలు ఉంటుందన్నారు.కర్ణాటక మద్యం సరాఫరా చేసిన రాజేంద్ర వ్యక్తి మీద కూ డ కేసు నమోదు చేశారు.ఎవరైన అక్రమంగా మద్యం సరాఫరా చేసిన అమ్మిన కేసులు నమోదు చేసి జైలు శిక్ష అనుభవించేలా చర్యలు ఉంటాయన్నారు.గ్రామాల్లో మద్యం అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ పట్టివేతలో లక్ష్మి హెడ్ కానిస్టేబుల్,జగదీశ్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లె, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి చెన్నై వాస్తవ్యులు గురు స్వామినాథన్, బాబు జనార్దన్ వారి కుటుంబ సభ్యులు రూ.25వేలు విరాళాన్ని బుధవారం అందించినట్లు ఆలయ కార ్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈవో కామేశ్వరమ ్మ మాట్లాడుతూ చెనై ్న వాస్తవ్యులు గురు స్వామినాధన్, బాబు జనార్దన్ కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ మేరకు అర్చకులు దాతలచే అమ్మవారికి ప్రతే ్యక పూజలు నిర్వహింపజేసి శాలువ, పూలమాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలూరు మండలంలోని జలకంఠేశ్వర, భీమలింగేశ్వర ఆలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుండే శివాలయాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామునే పంచామృతాభిషేకం, కుంకుమార్చన ఆలయంలో



నిర్వహించారు. అలాగే తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఆలూరు కోటవీధిలో భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి హేమ, ఎస్ఐ దిలీప్ కుమార్, ఆలూరు జెడ్పీటీసీ శేఖర్ వేర్వేరుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వీరభద్ర గౌడ్, గజేంద్ర గౌడ్, బసవరాజు, ఈశ్వర్ గౌడ్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే కమిటీ తరుపున వారిని సన్మానించారు. అలాగే ఆలూరు పట్టణంలో జలకంఠేశ్వరస్వామి దేవాలయంలో కూడా ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. అలాగే జలకంఠేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జలాభిషేకం, పంచామృతాభిషేకంతోపాటు హులేబీడు గ్రామంలో 111 లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ పాలక అధ్యక్షులు వీరేష్, జలకంఠేశ్వర ప్రధాన పూజారి గౌసిద్దేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**– వీఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్**



**హాలహర్వి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వీఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రామాంజనే యులు, మండల కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హాలహర్విలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని గత 25 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబునాయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచిపోయారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీల నాయకులకు వాల్మీకులు గుర్తొస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా పార్లమెంట్‌లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మార్చి 3వ తేదీన కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వాల్మీకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు క్రిష్ణమూర్తి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరులో అంతర్‌రాష్ట్ర గజ్జలగుండు బరువు ఎత్తు పోటీలు

**– విజేతలకు 15తులాల వెండి**

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :**
మహా శివరాత్రి పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ సిద్ధారుఢా స్వామి రథోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో మార్చి 1న శనివారం అంతర్‌రాష్ట్ర గజ్జలగుండు బరువుఎత్తు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విజయశేఖర్, బీరప్ప,నీలకంఠప్ప,హనుమంతు,కోరి లింగన్నలు బుధవారం విలేకర్లకు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్‌రెడ్డి 15తులాల వెండి,రెండో బహుమతి కింద దిద్దికాటి బీరప్ప, రఘురాముడు 10తులాల వెండి,మూడో బహుమతి కింద నీలకంఠప్ప 5తులాల వెండి చొప్పున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు ఈ నెల 28వ తేదీలోపు 9100980337,8297509063లను సంప్రదించాలని వారు కోరారు.

# హరహర మహాదేవ..!

**–శివనామస మ్మరణతో మారుమ్రోగిన ఆలయాలు**

**–భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు**

**–నల్లమల అటవీప్రాంతంలో మారుమ్రోగిన ఓంకారనాదం**

**రుద్రవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో శివాలయాలు బుధవారం మారుమ్రగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండలకేంద్రమైన రుద్రవరంలోని భాస్కరనందీశ్వరస్వామి ఆలయంలో శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతులకు అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించారు. శ్రీభాస్కరనందీశ్వర స్వామి ఆలయం, వాసాపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉపవాసంతో రాత్రి జాగారం చేస్తూ భజనలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. నల్లమలలో మారుమ్రోగిన ఓంకారనాదం:నల్లమల గిరులు ఓంకార నాదంతో మారుమ్రోగాయి. నల్లమల అటవీప్రాంతంలో వెలసిన ఉల్లెడమల్లేశ్వరస్వామికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్రవరం రేంజి పరిధిలోని నల్లమల అటవీప్రాంతంలో ఉల్లెడ వద్ద ఉల్లెడమల్లేశ్వరస్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి రాత్రి భజన కార్యక్రమాలతో జాగారం నిర్వహించారు. భక్తులు ఆలపించే ఓంకారనాదాలతో నల్లమల అటవీప్రాంతం మారుమ్రోగింది.

# పెట్నికోటలో వైభవంగా గ్రామోత్సవం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని పార్వత పరమేశ్వర పల్లకి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని కాశివిశేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక పల్లకిలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పల్లకిని మోస్తూ గ్రామంలోని పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అడుగడుగునా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాని ్న గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**మంత్రాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**



మంత్రాలయం మండలంలో మహా శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.మండలంలోని ఆఆయా గ్రామాల ప్రజలు శివాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.రాత్రి సమయమంతా జాగరణ చేశారు.ముఖ్యంగా మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామ లింగేశ్వరస్వామి దేవాలయంలో వైసిపి జిల్లా ఉపా ధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.విశేష పంచామృతాభిషేకం,సామూహిక రుద్రాభిషేకం,క్షీరాభికం,మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు.అదేవిధంగా శ్రీమఠం పీఠాధిపతి శివరాత్రి పర్వదినం సందర్భంగా విశేష పూజలు చేశారు.తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

# శివపార్వతుల కళ్యాణం చూద్దాం రారండి

**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**
మండల పరిధిలో ఉన్నటువంటి 21 గ్రామాల్లో కొలువైన శివాలయాల్లోని శివపార్వతీదేవిలకు ఉదయం నుంచి ఎంతో నిష్టతో ఉపవాసంతో, భక్తిశ్రద్ధలతో ప్రతే ్యకంగా పూజలు నిర్వహించినట్లు శివాలయం ప్రధాన అర్చకులు తంబళ్ళ నరసింహా ఆచారి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివపార్వతీదేవిలకు రాత్రి 12 గంటలకు కళ్యాణం జరుగునని దాన్ని తిలకించెందుకు వచ్చే భక్తులు కాయకర్పూరాలు తీసుకురావాలని తెలిపారు. కళ్యాణం చూసిన భక్తులకు ఎంతో పుణ్యం కలుగునని ఆయన తెలిపారు. శివపార్వతీదేవిల కళ్యాణంలో కలిసి పూజలు చేసిన దంపతులకు నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఉంటారని ఆయన తెలిపారు.

# శివనామస్మరణతో శైవ క్షేత్రాలు..!

**– భక్తులతో కిటకిటలాడిన పుణ్యక్షేత్రాలు**







**కొత్తపల్లె, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**

కొత్తపల్లి నల్లమల్ల అడవుల్లో వెలసిన శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులచే ఆలయాలు కిటకిట లాడాయి. బుధవారం మండ లంలోని సప్తనదుల సంగమేశ్వరం, కొలను భారతి ఆలయాలు మహా శివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి సందర ్భంగా సంగమేశ్వరాలయం వేకుజాము నుంచే భక్తులు పూజలు చేసుకు నేందుకు బారులుతీరారు. సంగమేశ్వరం వద్ద ఉన్న కృష్ణానదిలో కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు అచరించి కృష్ణమ్మ ఒడితో ఉన్న పురాతన ఆలయాన్ని దూరం నుంచి దరి ్శంచుకున్నారు. అలాగే ఎగువ ఉన్న ఉమా మహేశ్వ రాలయంలో పురోహి తులు తేలకపల్లి రఘు రామశర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేయించుకున్నారు. ఉమామహేశ్వ రాల యంలో గుంతకల్ జడ్జి మంజుల కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. పురోహితులు ఆలయ చరిత్ర గురించి వివరించారు. ఇంతటి పురాతన పవిత్రమైన ఆలయాన్ని దరి ్శంచుకోవడం మా పూర్వజన్మ సుకృతమన్నారు. కాశీరెడ్డి నాయన సత్రం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శివపురం గ్రామశివారులో వెలసి రాష్ట్రంలోనే ఏకైక సరస్వతీదేవి ఆలయంగా వీరాజిల్లుతున్న కొలనుభారతి ఆలయానికి భక్తులు చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేసి ప్రాతకాలంలో మేలుకొలుపు, మంగళహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తాదులు సప్తశివాలయాలను సందర్శించి దేవతా మూర్తులకు విశేషపూజలు చేసుకున్నారు. ఇక్కడ ప్రత్యేకంగా ఎక్కువగా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జాగరణ కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా దేవాదాయశాఖాధికారులు సేమియానాలు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

# ప్రధాన కోనేరులో కొండ చిలువ హల్ చల్..!

**- శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయ ప్రధాన కోనేరులో కొండ చిలువ హల్‌చల్**

**- కొండ చిలువను బంధించి రిజర్వు ఫారెస్టులో వదిలిపెట్టిన ఫారెస్టు అధికారులు**



**గడివేముల, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;**

శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవాలయంలోని ప్రధాన కోనేరులో బుధవారంనాడు కొండ చిలువ హల్ చల్ చేసింది. ఎండోమెంట్ శాఖ వారు ఆలయ ప్రధాన కోనేరులో కొండ చిలువ ఉండడం గమనించి వెంటనే ఫారెస్టు శాఖ వారికి సమాచారం అందించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు వెంటనే స్పందించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అబ్దుల్‌కలాం, యాంటీ పొచింగ్ టీం వారు కొండ చిలువను పట్టుకుని గని రిజర్వ్ ఫారెస్టులో వదిలేశరని ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపారు.



## శ్రీశైల మల్లన్న దర్శనానికి వచ్చి తిరిగిరాని లోకాలకు

**: లింగాల గట్టు పెద్ద బ్రిడ్జి కింద నీట మునిగి తండ్రి కొడుకు మృతి**





**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి26, ప్రభాతవార్త**

మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలో శ్రీశైల మల్లన్న దర్శనంకు ఎన్టీఆర్ జిల్లా వల్లికుల్ల గ్రామానికి చెందిన మురుగు వాసు(10) సంవత్సరాలు, తండ్రి చిన్న గురునాథం(35) తండ్రి వెంకటే శ్వర్లు అను తండ్రి కొడుకులు బుధవారం నాడు మృత్యువాత పడ్డారు. వీరు లింగాల గట్టులో స్నానం ఆచరించేందుకు కుటుంబ సభ్యులతో కలసి అక్కడికి వెళ్లడం జరిగింది. నీటిలో మొదటగా కొడుకు మునిగి పోతుండడంతో గమనించిన తండ్రి కొడుకును కాపాడే ప్రయత్నంలో తండ్రి కూడా మృత్యువాత పడ్డాడు. మృత్యువాత పడ్డ వీరిని స్థానికుల సహాయంతో బయటకు తీయడం జరిగింది. కట్టుకున్న భర్త కన్న కొడుకు ఇరువురు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదన నిన్నటిది. ఈ విషాద సంఘటన స్థానికుల్లో కూడా కలచివేసింది. విషయం తెలుసుకున్న సుండుపెంట టు టౌన్ సీఐ చంద్రబాబు తమ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ముగిసిన పార్వేట ఉత్సవాలు

**- గ్రామస్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**- భజనలు చేస్తున్న ఇస్కాన్ భక్త బృందం**



**రుద్రవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా చివరి మజిలీ అయిన మండలకేంద్రమైన రుద్రవరానికి పల్లకిలో కొలువైన ఉత్సవమూర్తులు చేరుకుని గ్రామంలోని పలు వీధుల్లో తెలుపుల్లో ఆగి భక్తుల పూజలు అందుకున్నారు. బుధవారం చివరగా అటవీశాఖ కార్యాలయానికి ఉత్సవమూర్తు_ల పల్లకి చేరుకోగానే అటవీశాఖ డిఎఫ్ఓ అనురాగమీన, సబ్‌డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రుద్రవరం రేంజర్ శ్రీపతినాయుడు, డిఆర్ఓ ముర్తుజావలిలు మేళతాళాలతో వెళ్లి పూజలు జరిపారు. స్వామిరాకతో అటవీశాఖ కార్యాలయ ఆవరణంలో పలుసాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రుద్రవరం అటవీశాఖ కార్యాలయం నుంచి బయలుదేరిన అహోబిల లక్ష్మీనరసింహ స్వామి పారువేట పల్లకి హరినగరం గ్రామసమీపంలోనికి రాగానే అహోబిలం ఇస్కాన్ అధ్యక్షులు చంద్రకేశవదాస్, వారి బృందం ఉత్సవమూర్తుల పల్లకికి ఎదురేగి మేళతాళాలతో ఘనంగా స్వాగతంపలికి అంగరంగవైభవంగా పూజలు నిర్వహించారు. జ్వాలానరసింహస్వామి, ప్రహ్లాద వరదస్వాముల రాకసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇస్కాన్‌వారితో భజన కీర్తనలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదవితరణ చేశారు. స్వామి పార్వేట వేడుకలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండ రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# అనర్హులకే.. రుణాలు..!?

**- అధికారులపై కూటమి నేతల ఒత్తిడి**

**- పేరుకే స్వయం ఉపాధి ఊతం..**

**హాలహర్వి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;**

కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు అన్ని రంగాల్లోనూ తమ వారికి లబ్ధి చేకూర్చాలని ప్రయత్నిస్తున్నారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన బీసీ కార్పొరేషన్ రుణాలను కూడా తమకు అనుకూలంగా ఉన్న వారికే ఇప్పించాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా కూటమి నేతలు తాము చెప్పిన వారికే రుణాల మంజూరుకు ఎంపిక చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఫలితంగా నిజమైన లబ్ధిదారులు ఈ పథకానికి దూరమవుతున్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మండలానికి కొన్ని యూనిట్లు రుణాలు మంజూరు చేసింది. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. ఇంతవరకు బాగానే ఉంది. రుణాలు ఇవ్వడంలో అర్హత ఉన్న పేదలను పక్కనపెట్టి తమ పార్టీ నాయకులను, గ్రామస్థాయి కార్యకర్తలను ఎంపిక చేసి రుణాలు ఇచ్చి ఆదుకునేలా కూటమి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. హాలహర్వి, ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ మండలాల్లో దాదాపు 245 యూనిట్లు రుణాలు మంజూరు చేయడం జరుగుతంది. రుణాల కోసం నియోజకవర్గంలో ఆరు మండలాల్లో దాదాపు 2500 మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో భాగంగా దరఖాస్తులు పరిశీలన సమయంలో కూటమి నాయకులు ఎంపీడీఓలకు ఫోన్‌లు చేసి దరఖాస్తులు చేసుకున్న వారిలో తమ పార్టీకి చెందిన వారికే రుణాలు మంజూరు చేయాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో బీసీ కార్పొరేషన్ రుణాలు తీసుకుని ఉపాధి పొందాలనుకునే నిజమైన లబ్ధిదారులకు నిరాశే మిగులుతుంది.

**– రూ.75 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు**

బీసీ కార్పొరేషన్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో అభ్యర్థుల సామర్థ్యాన్ని బట్టి రూ.75 వేల నుంచి రూ.5 లక్షల వరకు యూనిట్లు పెట్టుకునేలా రుణణలు మంజూరు చేస్తారు. వీటిని తమకు అనుకూలంగా ఉన్న వారికే ఇప్పించేందుకు కూటమి నేతలు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు

**– 245 యూనిట్లకు అభ్యర్థుల ఎంపిక :**

ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బీసీ కార్పొరేషన్ రుణాలు 245 యూనిట్లు మంజూర య్యాయి. వీటిని బీసీలు, కాపులు, ఈబీసీ, ముస్లిం మైనార్టీలు తదితర కేటగిరీలుగా విభజించారు. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు దాదాపు 2500కు పైగానే వచ్చాయి. వీటిలో అర్హతను బట్టి కాకుండా కూటమి నేతలు ప్రజాప్రతినిధులు సిఫార్సు ఉంటేనే లబ్ధిదారులు ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. తద్వారా నిజమైన అర్హులు లబ్ధి పొందే అవకాశం లేకుండా పోతుందని పలువురు వాపోతున్నారు.

**అర్హతను ప్రామాణికంగా తీసుకోవాలి**

**– యల్లప్ప, గూళ్యం గ్రామం**



వెనకబడిన తరగతుల వారికి ఉపాధి కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు మంజూరు చేస్తుంది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి. అధికార పార్టీ నాయకుల సిఫార్సులు కాకుండా అర్హతను బట్టి అధికారులు రుణాలు మంజూరు చేయాలి.

**సిఫార్సులు లేకుండా చూడాలి :**

**– శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, హర్ధగేరి గ్రామం**



బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు విషయంలో అధికార పార్టీ నాయకుల సిఫార్సు లేకుండా చూడాలి. నిజమైన నిరుపేద లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి.

**అర్హులైన వారికే రుణాలు మంజూరు చేస్తాం**



వరలక్ష్మి, హాలహర్వి ఎంపీడీఓబీసీ కార్పొరేషన్ రుణాల ఎంపికలో ఎలాంటి రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గేది లేదు. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం మండలంలోని దాదాపు 400కు పైగా దరఖాస్తులు వచ్చాయి. అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యింది. అర్హులైన వారికే రుణాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

## రేపు శ్రీశ్రీశ్రీ సిద్ధారుఢా స్వామి రథోత్సవ వేడుకలు

**– ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ పెద్దలు**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వెలసిన శ్రీశ్రీశ్రీ సిద్ధారుఢా స్వామి రథోత్సవ వేడుకలు రేపు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రతి ఏటా అమావాస్య రోజున స్వాముల వారి రథోత్సవాన్ని లాగడం ఆనవాయితీగా వస్తుంది. రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు సత్య నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డిల ఆద్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామి వారి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తునా న్రరు. బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారి పుష్పరథం ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి గంగాజలంలో జలాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం పుష్పరథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహం ఉంచి పెద్దబావి వద్ద ఉన్న బసవన్న విగ్రహం వరకు లాగి తిరిగి ఆలయానికి చేర్చారు.

**స్వామి వారి చరిత్ర :** సిద్ధారుఢా స్వామి చరిత్రను తెలుసుకుంటే కర్ణాటక రాష్ట్రంలోని బీదరుకోట గ్రామంలో శ్రీ గురు శాంత నల్లప్ప, దేవమల్లమ్మ దంపతులకు మూడవ సంతానంగా 1758లో జన్మించారు. స్వామి వారు ఐదేళ్ల వయసు నుంచి భక్తి మార్గం వైపు పయనిస్తూ ప్రజలకు దైవ భక్తిని అలవరిచి సన్మార్గంలో నడిపేందుకు దేశాటన చేపట్టారు. అందులో భాగంగా పెద్దకడుబూరు గ్రామంలో చాలా ఏళ్లుగా గ్రామస్తులకు తన దివ్య వ్యాఖ్యములతో పుణీతులను చేస్తూ సమాజంలో ప్రజలు దైవ చింతనతో శాంతి మార్గాన పయనించాలని సూచించారు. ఇలా స్వామివారు తన జీవిత కాలం ప్రజలకు భక్తిమార్గం నడిపి 1851 శుక్లనామ సంవత్సరం శ్రావణ శుద్ద పౌర్ణమి నాడు హుబ్లీ గ్రామంలో స్వామి వారు తన దివ్యకాయమును వదిలి శివదినమైనట్లు చరి త్ర చెబు తుంది. ఆనాటి నుండి నేటి వరకు ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత వచ్చే అమావాస్య నాడు స్వామి వారి మహా రథోత్సవాన్ని భక్తులు నిర్వహిస్తున్నారు.



## బసవన్న గోశాలలో ఘనంగా శ్రీకృష్ణుడి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం

**- అచల ఆ శ్రమ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని యాగంటి దేవస్థానం సమీపంలో ఉన్న యాగంటి బసవన ్న గోశాలలో బుర్రా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిం చిన శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి శ్రీ కాశిరెడ్డినాయన ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గణపతి స్వామి, గద్వాల్ ప్రవీణ్ కుమార్‌స్వామి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి దంపతులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 25వ తేది నుంచి ప్రారంభమైన ఈ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం వేదపండితులచే స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి సహకారంతో ఈనెల 25వ తేది నుంచి 27వ తేది వరకు అల్పహారం, అన్నదాన కార్యక్రమం, ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రతిష్ఠ కార యక్రమంలో భక్తులు అధిక సంఖ ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి క్షేత్రం నందు నాలుగు కాళ్ల మండపం వద్ద సదాశివ శ్రీ గురు దక్షిణమూర్తి, అచల ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బసవన్న గోశాలలో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టించిడం చాలా మంచి కార్యక్రమాన్నారు. ఇక్కడ గోశాలను నిర్మించడం, గోవులను పెంచడం ఇటువంటి మంచి కార ్యక్రమం చేపట్టిన బుర్రా వెంకటేశ్వర్లను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభినందించారు. ఇక్కడ గోవుల నుంచి వచ్చే పాలు యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అభిషేకానికి ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. అలాగే యాగంటి సమీపంలో ఉన్న అచల ఆశ్రమం దగ్గర ధ్యాన మందిరాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రశాంత వాతావరణంలో ఇక్కడికి వచ్చే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార ్యక్రమంలో బండి బ్రహ్మానందరెడ్డి, తోట బుచ్చిరెడ్డి, గడ్డం రామిరెడ్డి, గడ్డం వెంకటేశ్వరరెడ్డి, పైపుల రామచం ద్రారెడ్డి, నారాయణరెడ్డి, అచల ఆశ్రమం అధినేత మద్దిలేటిస్వామి, రామకృష్ణారెడ్డి, గాధంశెట్టి వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ ్యం, వెంకటరాముడు, అర్చకులు కిషోర్ శర్మ, డబ్ల్యూ ్య కొత్తపల్లె చిన్న పెద్దయ్య, డబ్ల్యూ ్య కొత్తపల్లె శిష ్య బృందం, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హరనామ స్మరణతో మారుమోగిన గురుజాల ఆలయం

**– రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే**

**– భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్‌శాఖ**



**నందవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**



శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ పరిసరాలు భక్తుల హరనామ స్మరణలో మారు మోగింది. బుధవారం శివ రాత్రి స్వామిని దర్శించుకొని భక్తులు తుంగభద్ర నదిలో స్నామాచరించారు. అనంతరం ఆలయంలో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులు అధికసంఖ్యలో పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. పంచలింగాలు ఈఆలయంలో కొలువైవుండడంతో శ్రీరామలింగేశ్వరస్వామి దర్శనం సకలదోష నివారణకు మార్గమని ఇందుకు సంబంధించిన ఉదాహరణలు ఉండడంతో స్వామిని దరి ్శంచుకొని దోషాల నుంచి విముక్తి పొందెందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజలు చేయడంతో రాత్రి అక్కడే జాగరణ చేస్తారు. ఆలయంలో పురోహితులు తెల్లవారుజాము నుంచే యాగమంతప ప్రవేశం, గణపతి పూజ, రుత్విగ్వరణం, కలశస్థాపనం, అంకురార్పణ, శతరుద్రాభిషేకం, కుంకుమార్చన చేశారు. రాత్రి లింగోద్భవన సమయంలో క్షీరాభిషేకం, రద్రాభిషేకం, అర్థరాత్రి కళ్యాణోత ్సవం ఘనంగా జరిపారు. తుంగభద్రనది తీరంలో ఇసుకతో తయారుచేసి కొలువైన శివలింగాలను దర్శించుకునేందుకు ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. రామలింగేశ్వరస్వామిని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సతీసమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలను భక్తులకు అందించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి విజయ నాగేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించుకున్నారు. ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు స్వామివారికి పూజలు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎమ్మిగనూరు రూరల్ సిఐ మధుసూధన్‌రావు, ఎస్ఐ శ్రీనివాసులు ప్రత్యేక వాహనాలు నిలుపుకొనుటకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. భక్తులు దర్శించుకునేందుకు క్యూలైన్లు, వాలంటరీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులు, ఎండోమెంట్ ఈఓ రాంప్రసాద్ ఆచారి, వెంకటేష్, గ్రామ సర్పంచ్ వీరస్వామి తదితర టిడిపి నాయకులు, పోలీస్‌శాఖ సిబ ్బంది, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారు మ్రోగిన శైవ క్షేత్రాలు



**కోవెలకుంట్ల, పిబ్రవరి26, ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని అన్ని శైవ క్షేత్రాల్లో శివనామ స్మరణతో క్షేత్రాలన్ని మారు మ్రోగాయి. ఉదయం నుండి రాత్రిఅంతా అన్ని శివాలయాల్లో పరమ శివుడు భక్తుల చేత పూజలు అందుకున్నారు. ప్రదాన క్షేత్రాలైన శ్రీశైలం, మహానంది, యాగంటే కాకుంగా అన్ని గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో మహిళలు ఉదయం నుండి క్యూలో నిలబడి పూజులో పాల్గొన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో వెలసిన సిద్దేవశ్వర అయలం లో భక్తు సందడి అదికముగా కనిపించింది,. అలాగే రాత్రిఅంతా భక్తులు శివనామస్మరణ చేస్తు జాగారము చేశారు భక్తుల కోసం అన్ని దేవాలయాల్లో అన్నదానముతో పాటు పానకము పందేరము అందించారు. వేసవి కాలం కావడముతో భక్తులకు అదికముగా బెల్లం పానకము సరఫరా చేశారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలకు దీపాలు



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః**

శ్రీసద్గురు త్యాగరాజ సీతారామాలయం హరిశ్చంద్ర శరీన్ నగర్‌లోని శివరాత్రి సందర్భంగా ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలకు దీపాలు, అభిషేకం, మహా అష్టోత్తర శతనామ పూజలు విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి సహసంయోజక పావని ఇతర భక్తులు నిర్వహించారు. కార్యక్రమంలో మాతృశక్తి దుర్గా వాహిని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మేశ్వరస్వామికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూజలు...

**వెల్దుర్తి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త**

కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామికి మహాశివరాత్రి సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి బుధవారం బ్రహ్మగుండం క్షేత్రానికి చేరుకొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు. మహాశివరాత్రి సందర్భంగా సాయంకాలం నుంచి రాత్రి వరకు బ్రహ్మగుండానికి వచ్చే భక్తులకు చెరుకులపాడు గ్రామం కీ.శే.కె.శివారెడ్డి, కె.చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి, వైకాపా కార్యకర్త సాంబశివుడుల సంస్మరణార్థం వారి కుటుంబసభ్యులు వైకాపా రాష్ట్రకార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్ ్జ దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, డాక్టర్.కె.వెంకట్రామిరెడ్డి వారి కుటుంబసభ్యులచే భక్తులకు అల్పాహారం వడ్డించారు. కంగాటి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు ఆమె స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ, భువనేశ్వరమ్మ, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, కంగాటి రాంమోహన్‌రెడ్డి, శివారెడ్డి, వంశీధర్‌రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, జిల్లా వైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, పత్తికొండ వైకాపా యూత్ నాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, నాయకులు మలెపల్లి అనంతరెడ్డి, శేఖర్‌చౌదరి, సీతారామయ్య, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.